నేను ఇలా అడిగాను: "ఓ రసూలుల్లాహ్! నేను ఎవరి పట్ల విధేయత చూపాలి?" దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా జవాబిచ్చినారు: "నీ తల్లి, మళ్లీ నీ తల్లి, మళ్లీ నీ తల్లి, ఆ తర్వాత నీ తండ్రి, ఆ తర్వాత బంధుత్వంలోని సమీప బంధువులు

బహజ్ బిన్ హకీమ్ తన తండ్రి నుండి, అతను అతని తండ్రి నుండి (అంటే బహజ్ తాత నుండి)ఇలా ఉల్లేఖించినారు: నేను ఇలా అడిగాను: "ఓ రసూలుల్లాహ్! నేను ఎవరి పట్ల విధేయత చూపాలి?" దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా జవాబిచ్చినారు: "నీ తల్లి, మళ్లీ నీ తల్లి, మళ్లీ నీ తల్లి, ఆ తర్వాత నీ తండ్రి, ఆ తర్వాత బంధుత్వంలోని సమీప బంధువులు..."
[హసన్ హదీథు] [అబూదావూద్, అత్తిర్మిదీ మరియు అహ్మద్ నమోదు చేసినారు:]

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) స్పష్టంగా చెప్పారు: మనం విధేయత, దయ, మంచి ప్రవర్తన, స్నేహపూర్వక సహవాసం, బంధాలను ఉత్తమంగా కొనసాగించడంలో అత్యధిక అర్హత కలిగిన వ్యక్తి తల్లి. ఇతరులపై తల్లికి ఉన్న హక్కును ఆయన మూడు సార్లు పునరుద్ఘాటించడం ద్వారా, ఆమెకు ఉన్న గొప్ప స్థానం, ప్రత్యేకతను హైలైట్ చేశారు - ఇది మిగిలిన వారందరినీ మించిపోతుంది. ఆ తర్వాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తల్లి తర్వాత ఎవరు ముఖ్యమో వివరించారు: "(తల్లి) తర్వాత తండ్రి, ఆ తర్వాత బంధుత్వంలో దగ్గర వారు, తదితరంగా." బంధుత్వంలో ఎవరు ఎంత దగ్గరగా ఉంటే, వారితో బంధాన్ని కొనసాగించడంలో వారికి అంత ఎక్కువ హక్కు ఉంటుందని ఆయన స్పష్టంగా చెప్పారు.

http://www.sunnah.global/hadeeth/te/show/58188